06ATP27_06ATP27.qxd 17-08-2025 PM 10:31 Page 1



## 7 గంటల్లో 10 ఎకరాల వేరుశెనగ పొలంలో సేద్యం..!

### -ఇంద్రావతిలో రికార్డు సృష్టించిన రైతు చాకలి బుగ్గ నరసింహులు

ఉరవకొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త



వేరుశెనగ పొలంలో సేద్యం చేసిన చాకలి బుగ్గ నరసింహులు తదితరులు

కేవలం 7 గంటల్లో 10 ఎకరాల వేరుశెనగ పొలంలో గుంటక పాసి కలుపును తొల గించి రికార్డు సృష్టిం చాడు ఉరవకొండ మండల పరిధిలోని ఇంద్రావతి గ్రామానికి చెందిన చాకలి బుగ్గ నరసింహులు అనే రైతు. అదే గ్రామ రైతు మల్లెల మల్లికార్జునకు చెందిన 10 ఎకరాల వేరుశెనగ పొలంలో చాకలి బుగ్గ నరసింహులు ఆదివారం ఉదయం 6 గంటలకు దంతి గుంటక (మెట్ల గుంటక) తోలి మధ్యాహ్నం 2 గంటల సమయానికి గుంటక పాసి కలుపు మొక్కలను పూర్తిగా తొలగించి రికార్డు నెలకొల్పాడు. దీంతో తోటి రైతులు చాకలి బుగ్గ నరసింహులును ఘనంగా సన్మానించి ఎద్దులతోపాటు ఊరేగించారు. సాధారణంగా 10 ఎకరాల్లో గుంటక పాయడానికి 3 రోజుల సమయం పడుతుందని రైతులు తెలిపారు.

## కోడిపల్లి ప్రీమియం లీగ్ విజేత ఆలూడి జట్టు

అగళి, ఆగస్టు 17 ప్రభాతవార్త



విజేతలకు మెమెంటోలు అందజేస్తున్న దృశ్యం

కోడిపల్లి ప్రీమియం లీగ్ సీజన్-1 టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో తుదిపోరులో ఆలూడి జట్టు విజయం సాధించింది. ఆలూడి బజరంగి బాయ్స్ అగళి జట్టుపై విజయం సాధించింది. అగళి క్రికెట్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఆరు ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 83 రన్స్ పరుగుల లక్ష్యాన్ని ప్రత్యర్థి జట్టుకు ఇచ్చింది. బ్యాటింగ్‌కు దిగిన ఆలూడి భజరంగి జట్టు రెండు వికెట్లను కోల్పోయి 89 పరుగులను చేసి విజేతగా నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది సీరిస్ అగళి క్రికెట్ క్లబ్ నిలిచింది. బెస్ట్ బ్యాట్స్‌మెన్ జట్టుగా ఆలూడి జట్టు నిలిచింది. ఆలూడి జట్టుకు చెందిన సురేష్ బెస్ట్ బ్యాట్స్ మెన్‌గా ఎంపికయ్యారు. విజేతలకు మెమెంటోతోపాటు రివార్డును సైతం అందజేశారు. విజేత ఆలూడి జట్టుకు మొదటి ప్రైజ్‌గా 30వేల నగదును, మెమెంటోను అందజేశారు. రన్నరప్ జట్టు అగళి క్రికెట్ జట్టుకు రూ.15వేల నగదును అందజేశారు. విజేత జట్లను ఘనంగా సత్కరించారు. ఆర్గనైజర్లు కోటిపల్లి కామరాజు, గోవిందరాజు, మూర్తి, రవి, హరీష్ తదితరులు ఉన్నారు. ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వల్ల గెలుపోటములను సమానంగా తీసుకోవడం, సోదర సౌభ్రాతృత్వం నెలకొనడం జరుగుతుందని ఆర్గనైజర్లను క్రికెట్ జట్లు అభినందించాయి.

## ఎమ్మెల్యే దగ్గుపాటి జూ.ఎన్టీఆర్‌కు క్షమాపణ చెప్పాలి

### -నింబగల్లు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు

ఉరవకొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ ప్రముఖ సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్‌కు క్షమాపణ చెప్పాలని మండల పరిధిలోని నింబగల్లు గ్రామానికి చెందిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు నేలపాటి నూతన్‌రామ్, గడుపూటి పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన వార్-2 సినిమా విడుదల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్‌ను అవమానపర్చేలా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

రామగిరి, ఆగస్టు 17 ప్రభాతవార్త



జ్యోతులతో ఊరేగింపుగా వెళ్తున్న రామగిరి వాసులు

మండల కేంద్రమైన రామగిరిలో యాదవ సోదరులు కృష్ణాష్టమి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు జ్యోతులతో ఊరేగింపుగా వచ్చి శ్రీకృష్ణుని చిత్రపటానికి సమర్పించారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం గ్రామంలో శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ఆనందోత్సవాలతో ఊరేగించారు.

## టిడిపి సీనియర్ నాయకుడికి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఘన నివాళి

రామగిరి, ఆగస్టు 17 ప్రభాతవార్త



సీనియర్ టిడిపి నాయకుడి మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న పరిటాల సునీత, శ్రీరామ్‌లు

మండలంలోని పిఆర్ కొట్టాల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు బండారు చిన్నసుబ్బరాయుడు (80) శనివారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు పిఆర్ కొట్టాల గ్రామానికి వెళ్లి సుబ్బరాయుడు మృతదేహంపూ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తుకు చేసుకున్నారు. ఆయన మృతి చెందడం పార్టీకి తీరనిలోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

## ఏకగ్రీవంగా వీఆర్‌ఏల నూతన కమిటీ ఎన్నిక

బత్తలపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త

గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని రెవెన్యూ కార్యాలయంలో వీఆర్‌ఏలు సమావేశమైనారు. ఈ సమావేశంలో వీఆర్‌ఏలు గ్రామస్థాయిలో, రెవెన్యూ కార్యాలయంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షునిగా మండల నరసింహులు, ఉపాధ్యక్షునిగా మాతంగి రాజా, మండల ప్రధాన కార్యదర్శిగా మాల్యవంతం రాంప్రసాద్, మండల కార్యదర్శిగా నారాయణస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఏకగ్రీవంగా ఎన్నికైన వీఆర్‌ఏల మండల కమిటీ

## పంచాయతీరాజ్ మినిస్టర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

బత్తలపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త



నూతనంగా ఏర్పడిన పంచాయతీ రాజ్ మినిస్టీయల్ ఉద్యోగుల సంఘం

ధర్మవరం తాలూకా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన అధ్యక్షుడిగా ఎంపికైన అక్కిం ప్రతాప్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరం లో ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టిరియల్ ఉద్యోగుల సంఘం, అనంతపురం జిల్లా, ధర్మవరం తాలూకా యూనిట్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షునిగా ఏ.ప్రతాప్, జూనియర్ అసిస్టెంట్, ఎంపీపీ, తాడిమర్రి, వైస్ ప్రెసిడెంట్‌గా బి. కరుణ శ్రీ, సీనియర్.అసిస్టెంట్, ఎంపీపీ, బత్తలపల్లి, జనరల్ సెక్రటరీగా సుబ్రహ్మణ్యం , సీనియర్ అసిస్టెంట్, ఎంపీపీ, ధర్మవరం, జాయింట్ సెక్రటరీగా డి. శ్రీనివాసులు, ఎంపీపీ, బత్తలపల్లి ట్రెజరర్ గా సి. సుదర్శన్ రెడ్డి, సీనియర్.అసిస్టెంట్, ఎంపీపీ, తాడిమర్రి, డీసీ మెంబెర్ 1గా ఎం.అబ్దుల్ నబి, ఏ.ఓ. ఎంపీపీ, ధర్మవరం, డీసీ మెంబర్ 2గా ఎం.గోపాల కృష్ణ, రికార్డ్ అసిస్టెంట్, జడ్పిహెచ్ఎస్ (బాయ్స్) బత్తలపల్లి లను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మినిస్టీరియల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ధర్మవరం తాలుకా యూనిట్ ఎన్నికలలో ఎన్నికల అధికారిగా అర్, విజయ శేఖర్ నాయుడు, ఉప మండల అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, తాడిమర్రి, జిల్లా ఎన్నికల పరిశీలకులు లెక్కల శ్రీనివాసులుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ధర్మవరం తాలూకా యూనిట్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల కార్యక్రమం లో శ్రీనివాసులు, మల్లికార్జున , విజయ భాస్కర్ రెడ్డి, రామాకిషోర్, ఎస్. హరి బాబు, ఎస్. అల్లా బకాష్, టి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ జీవో పత్రాన్ని అందుకొన్న లక్ష్మీనారాయణ



కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ జీవో పత్రాన్ని అందుకొంటున్న దృశ్యం

మడకశిర ఆగష్టు 17 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ జీవో పత్రాన్ని ఆదివారం బాలాజీనగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందుకొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, పట్టణ కన్వీనర్ నాగరాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం




అమరాపురం ఆగస్టు 17ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం దక్షిణ గొల్ల హట్టిలో గోకులాష్టమి మరియు వేణుగోపాలస్వామి ఉత్సవాల్లో భాగంగా ఉదయం వేణుగోపాల స్వామి దేవాలయంలో హోమం, అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారికి కళ్యాణోత్సవ కార్యక్రమం మాజీ జెడ్పిటిసి రత్నమ్మ నరసింహామూర్తి, బెంగళూరు బిబి ఎంపీ ఇంజనీర్ కృష్ణప్ప పుష్పల ఆధ్వర్యంలో కల్యాణోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని అర్చకులు రవీంద్రనాథ్ బట్టర్ ,హరీష్ బట్టర్ లు శాస్త్రోక్తంగా పురాతన ఇతిహాసాన్ని భక్తులకు తెలియజేస్తూ కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని జరిపినారు. ఈ సందర్భంగా యువ నాయకులు కేఎన్ఎమ్ శివకుమార్ యాదవ్, శివరాజ్ యాదవ్, కేఎన్ఎమ్ సురేష్ యాదవ్ లతో పాటు నాయకులు మాజీ డీలర్ కృష్ణమూర్తి, దేవరాజ్, మహాలింగప్ప, చిత్తన్న, దేవరాజ్ లతోపాటు యాదవ సంఘం సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా వసంతోత్సవ కార్యక్రమంలో భాగంగా పుట్టుకొట్టే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున కేఎన్ఎం కుటుంబ సభ్యులచే నిర్వహించారు. నేడు శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మరథోత్సవాన్ని సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీకృష్ణ యాదవ ఈ ఒక సంఘం సభ్యులు పేర్కొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

అమరాపురం ఆగస్టు 17 ప్రభాతవార్త



వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు టిటిడి కళ్యాణమండపం లో అమరాపురం హేమ మండల సమాఖ్య అధ్యక్షురాలు గ్రామానికి చెందిన సుజాతమ్మ కుమారుడు మదన్మోహన్ ,బిందు శ్రీ ల వివాహ వేడుకల్లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం నందు టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, టిడిపి మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, డైరెక్టర్ దాదా పీర్, మారుతి ప్రసాద్ ,మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, చన్న బసప్ప, గొల్లమారనపల్లి రామచంద్రప్ప ,కుమార్ స్వామి, తిప్పజ్జ, తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన ప్రముఖులకు సుజాతమ్మ కుటుంబ సభ్యులచే సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నేడుగరిమేకలపల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

రామగిరి, ఆగస్టు 17 ప్రభాతవార్త

మండలంలోని గరిమేకలపల్లి గ్రామంలో సోమవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మాదిగ దండోర నాయకులు, బీమ్‌రావు యువజన సంఘం నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, టిటిడి బోర్డు మెంబర్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుతోపాటు పలువురు హాజరవుతారన్నారు. ప్రత్యేకంగా విగ్రహ దాత టిడిపి సీనియర్ నాయకులు ఎల్.నారాయణచౌదరి సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని దండోర నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.

## పల్లె ఉమా 65వ జయంతి వేడుకలు...



పల్లె ఉమా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

ధర్మవరం రూరల్ ఆగస్టు 17 ప్రభాతవార్త

బాలాజీ విద్యాసంస్థల మాజీ కరస్పాండెంట్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీర్తిశేషులు పల్లె ఉమా 65వ జయంతి వేడుకలను ధర్మవరం శ్రీనివాస డిగ్రీ పీజీ కళాశాల యందు అధ్యాపకుల బృందం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మండల పరిధిలోని గొట్లూరు అనాధ వృద్ధాశ్రమంలో అనాధలకు పాలు బ్రెడ్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ముసలి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ విద్యాసంస్థల కరస్పాండెంట్ గా విధులు నిర్వహణ సమయంలో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించి అనేక కుటుంబాలను ఆదుకున్న ఘనత అని మనుషుల మధ్య లేకపోయినా ఆపదలో ఆదుకున్న కుటుంబాల మదిలో ఆమె చిరస్థాయిగా నిలిచిపోతుందని అలాంటి మంచి మనిషి ఆత్మకు శాంతి కలగాలని ఆయన కోరారు.

## రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ కు ఘన సన్మానం

మడకశిర ఆగష్టు 17 ప్రభాతవార్త



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న యూటీఎఫ్

రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మరియు మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప లను మడకశిర మండల యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.ఎన్. మాలింగప్ప, వై.జోగప్పల ఆధ్వర్యంలో ఆదివారం శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.భూతన్న, జిల్లా కార్యదర్శి డి.నరసింహప్ప మాట్లాడుతూ నిరంతర కృషి, పట్టుదల, అంకితభావం, కార్యదక్షత వంటి, అకుంఠిత దీక్షతో తెదేపా కార్యకర్తగా, నాయకుడిగా, ఎంపిటిసి మెంబర్‌గా,మండల కన్వీనర్ గా తెలుగుదేశం పార్టీకి విశిష్ట సేవలు అందించినందుకు "నాటి కండక్టరే నేటి కార్పొరేషన్ చైర్మన్" లక్ష్మీనారాయణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.మూడ్ల గిరియప్ప, నరసింహామూర్తి, మహంతేష్, దేవరాజు,ఈరన్న, నరసింహారాజు, శివన్న రంగనాథ్ పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతి..



ఘటన స్థలంలో మృతి చెందిన చెరువు కోళ్లు నాగరాజు దృశ్యం,మృతి చెందిన గందోడే మంజునాథ్ దృశ్యం

కొత్తచెరువు ఆగస్టు 17 ప్రభాతవార్త.

మండల పరిధిలోని మైలేపల్లి గ్రామ సమీపంలో విరుపాన్ చెరువు వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది స్థానికులు పోలీసులు అందించిన వివరాల మేరకు కొత్తచెరువు మండలం, కొ డప గాని పల్లి పంచాయతీ వేములేటి పల్లి గ్రామానికి చెందిన చెరువు కోళ్ల నాగరాజు (50) తన సొంత పనులు నిమిత్తము కొత్తచెరువు కి సూపర్ ఎక్సెల్ హెవీ డ్యూటీ లో వెళుతుండగా, ధర్మవరం పట్టణం తేరు బజారు చెందిన గందోడి మంజునాథ్ (25) , తన మిత్రుడు రాకేష్ (20) లు కొత్తచెరువులో ఓ పెళ్లి కార్యక్రమానికి హాజరై తమ స్వ గ్రామానికి తిరిగి వెళ్ళుచుండగా మార్గ మధ్యలో ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో మైలేపల్లి విరుపాన్ చెరువు సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా బలంగా ఢీకొనడంతో చెరువు కోళ్ల నాగరాజు, గందోడి మంజు నాథ్ లు ఘటన స్థలంలోనే అక్కడికక్కడే మృతి చెందారు మన మిత్రుడు రాకేష్ కి స్వల్ప గాయాలు కావడం జరిగింది స్థానికుల ద్వారా సమాచారం తెలిసిన వెంటనే కొత్తచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఎం శంకర్ స్పందించి హుటాహుటిన ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించారు వారి బంధువులు తెలిపిన వివరాల మేరకు కేసు నమోదు చేసుకుని మృతుల బాడీల ను పంచనామ కొరకు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిఐ తెలిపారు.

## జిల్లా పిఈటి ల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక.

కొత్తచెరువు ఆగస్టు 17 ప్రభాతవార్త.



నూతన కార్యవర్గ సభ్యులు

శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం జిల్లాస్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు జోసెఫ్ లక్ష్మయ్య, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ ఎన్నికల పరిశీలకులుగా విచ్చేసి సత్యసాయి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా.. అంజన్న, ప్రధాన కార్యదర్శి కురుబ రామకృష్ణ, కోశాధికారి గా రవీంద్ర నాయక్ నన్ను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శివకుమార్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ట్రెజరర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రస్తా వివాదంలో దాడి ఇరువురికి గాయాలు

గుత్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని అమృత థియేటర్ వెనుక వైపు వున్న దళితవాడలో ఆదివారం రస్తా వివాదంలో ఇరువురిపై దాడికి పాల్పడ్డారు. రస్తా తగాదా కారణంగా ఇరువర్గాలు పరస్పరం ఘర్షణ పడ్డాయి. అనంతరం వివాదం తీవ్రం కావటంతో రాజా, రామాంజనేయులు అనే ఇరువురి సోదరులపై పకీరప్ప, పవన్ చరణ్ అనే వ్యక్తులు దాడికి పాల్పడడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## శనగల కొనుగోలు ఫీజు మినహాయింపు పై మంత్రి కి వినతి పత్రం అందజేసిన మిల్లర్స్ అసోసియేషన్

### రైతులు-మిల్లర్ల సమస్యలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ భరోసా



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న మిల్లర్స్ అసోసియేషన్

ధర్మవరం రూరల్ ఆగస్టు 17 ప్రభాతవార్త

రాయలసీమ దాల్ మరియు ఫ్రైడ్‌గ్రామ్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కలసి వినతి పత్రాన్ని సమర్పించారు. రైతుల దగ్గర నుంచి లేదా మార్కెట్ యార్డ్ వెలుపల శనగలను కొనుగోలు చేసే సందర్భంలో మార్కెట్ ఫీజు మినహాయింపు ఇవ్వాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉత్పత్తి మరియు పశువుల మార్కెట్ చట్టం, 1966 ప్రకారం, మార్కెట్ యార్డ్‌లో జరిగే లావాదేవీలకు మాత్రమే మార్కెట్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని. కానీ ప్రస్తుతం మార్కెట్ కమిటీలు, రైతుల పొలాల్లో లేదా గిడ్డంగుల్లో కొనుగోలు చేసిన శనగలపై కూడా మార్కెట్ ఫీజును వసూలు చేస్తున్నాయి. ఇది చట్ట విరుద్ధమే కాకుండా రైతులకు మరియు మిల్లర్లకు ఆర్థిక భారాన్ని మోపుతోందని వారు పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, కేరళల్లో ఇలాంటి కొనుగోళ్లపై ఫీజు రాయితీ కల్పించిన విషయాన్ని కూడా ప్రతినిధులు గుర్తు చేశారు. ఒక్కో దాల్ మిల్‌లో కనీసం 50 మంది కార్మికులు పనిచేస్తున్నారని, ఫీజు రాయితీ ద్వారా రైతులు, మిల్లర్లు, కార్మికులు అందరూ లాభపడతారని వారు వివరించారు. ఈ సందర్భంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందిస్తూ, రైతుల సమస్యల విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూల దృక్పథం కలిగి ఉంటుందని స్పష్టం చేశారు. రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసే సందర్భంలో అనవసరమైన రుసుములు విధించడం చట్టపరంగానూ సరికాదని, ఇటువంటి సమస్యలను నిర్లక్ష్యం చేయబోమని ఆయన స్పష్టంచేశారు. అసోసియేషన్ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో చర్చించి, అవసరమైతే సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. రైతులు, మిల్లర్లు, కార్మికులు మూడు వర్గాలూ లాభపడే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. రైతు క్షేమమే ప్రభుత్వానికి ప్రథమ కర్తవ్యము. రైతులకు అన్యాయం జరగకుండా, మిల్లర్లకు అనవసర భారం పడకుండా తగిన మార్గదర్శకాలు రూపొందించేలా మేము చర్యలు తీసుకుంటాం అని మంత్రి సత్య కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్లే సమానమైన సౌకర్యాలు లభించేలా చూడాలని కూడా ఆయన మంత్రి అచ్చం నాయుడును కోరారు. దీనివల్ల రాష్ట్రంలోని వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని, మిల్లర్లకు ఉపశమనం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి. సుబ్బయ్య, కొండ వెంకటనారాయణ, తలుపుల సురేంద్రనాథ్, కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె ఉమా జయంతి

బుక్కపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి దివంగత పల్లె ఉమ జయంతి వేడుకలను మండల కేంద్ర మైన బుక్కపట్నం లో తెదేపా నేతలు కార్యకర్తలు ఘనం గా నిర్వహించారు. తేరు కూడలిలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా మండల కన్వీనర్ మలిరెడ్డి, ప్రచార కార్యదర్శి గోపాలపురం గంగాధర్లు మాట్లాడుతూ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సహచరిణిగా పల్లె ఉమ పోషించిన పాత్ర అనన్య సామాన్యమన్నారు. అటు విద్యా వ్యవస్థలో ఇటు రాజకీయాలలో , ప్రజలకు సేవలు అందించడంలో ఆమె చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఒకవైపు భర్త ఎదుగుదలను ప్రోత్సహిస్తూ ఒడిదుడుకుల్లో ప్రత్యేక పాత్ర పోషించారన్నారు. ఆమె లేని లోటు పూడ్చలేనిది అన్నారు. ఆమె భౌతికంగా లేకపోయినప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేణుగోపాలుని సన్నిధిలో...నమః శ్రీ ఏక వాక్య శాసనం గుర్తింపు

### -మారుమూల మేరెడ్డిపల్లి గుడిలో...సంస్కృత శాసనం గుర్తింపు -చరిత్రకారుడు మైనాస్వామి



శాసనం ఆనవాళ్లు లభించిన స్తంభం

గోరంట్ల, ఆగస్టు 17 ప్రభాతవార్త

గోరంట్ల మండలం మేరెడ్డిపల్లిలోని శ్రీవేణుగోపాలస్వామి గుడిలో సంస్కృత శాసనాన్ని గుర్తించినట్టు చరిత్రకారుడు మైనాస్వామి తెలిపారు. విజయనగర సామ్రాజ్య కాలం తొలినాళ్ళకు చెందిన శ్రీవేణుగోపాలస్వామి సన్నిధి ముఖ మండపంలోని ఒక స్తంభంలో "శ్రీగోపాలకృష్ణాయ నమః శ్రీ" అనే ఏకవాక్య సంస్కృత శాసనాన్ని గుర్తించినట్టు చరిత్రకారుడు విలేకరులకు వివరించారు. సుందరమైన వేణుగోపాలస్వామి కొలువైన గర్భగుడి ముందు గల ముఖ మండపంలో నాలుగు స్తంభాలు శిల్పాలంకృతమై వున్నాయి. ఇందులో ఎడమవైపున గల మొదటి స్తంభంలో నరసింహస్వామి శిల్పం కూర్చున్న విధంగా మలచారు. కింది వైపున శ్రీమహావిష్ణువు శంఖు చక్ర గదాధరుడై నిలబడుకొని భక్తులకు అభయమిస్తున్నాడు. నరసింహ విష్ణువు శిల్పాల మధ్య సంస్కృత శాసనం వుంది. శాసనం నంది నాగరి లిపిలో వుంది. శాసనలిపిని బట్టి సంగమ వంశానికి చెందిన ఒకటో దేవరాయలు లేదా రెండో దేవరాయలకు సంబంధించిన శాసనమై వుండవచ్చునని మైనాస్వామి పేర్కొన్నారు. వాస్తవానికి మేరెడ్డిపల్లి చెరువు నిర్మాణం, నీటి సరఫరా కాలువ తవ్వకం పనులను రెండో బుక్కరాయల శాసనం (సామాన్య శకం 1388) వివరిస్తున్నది. ఆ అచ్చ తెలుగు శాసనం కరావులపల్లి సుభాష్ పొలం గట్టున ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ వుంది. ఆ శాసనబండను పురావస్తు శాఖ ప్రదర్శనశాలకు తరలించి భద్రపరచాలని చరిత్రకారుడు విజ్ఞప్తి చేశారు.

## శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో తీజ్ పండుగ వేడుకలు

గుంతకల్లు, ఆగస్టు 17 ప్రభాతవార్త

గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామం దోసలుడికి క్రాస్ వద్ద వెలసిన శ్రీలక్ష్మీనారాయణస్వామి రాతి దేవస్థానంలో బంజార గిరిజనులు ఆదివారం తీజ్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వారి సాంప్రదాయాల ప్రకారం ఈ పండుగను 9 రోజుల పాటు జరుపుకుంటారు. చివరి రోజైన ఆదివారం మొలకల కార్యక్రమం దేవస్థానంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధర్మకర్తలు తలారి శకుంతలమ్మ, తలారి తేజలు మాట్లాడుతూ బంజారీలు అతి ప్రధానంగా జరుపుకునే పండుగ దేవాలయంలో జరుపుకోవడం ఆనందంగా వుందన్నారు. ప్రతి ఏడాది వారు పండుగ ఇక్కడే జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తలారి రాజశేఖర్, రూపశ్రీ, గగన పాల్గొన్నారు.



దేవాలయంలో పండుగ జరుపుకుంటున్న దృశ్యం

05ATP17_05ATP17.qxd 17-08-2025 PM 10:36 Page 1



## ఆసుపత్రి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డి



వైద్యసిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డి

**యాడికి, ఆగస్టు 17 ప్రభాతవార్త**

యాడికి ప్రభుత్వాసుపత్రిని ఆదివారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సందర్శించి ఆసుపత్రిలో జరుగుచున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరగతిన పనులు పూర్తి చేయాలని గుత్తేదారున్ని ఆదేశించారు. పనులు పూర్తయిన అనంతరం ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా వుంచుకోవాలని, వ్యర్థ వస్తువులు, సమయం అయిపోయిన మందులను ఎప్పటికప్పుడు ఒక గదిలో వుంచాలని సూచించారు. ఆసుపత్రిలో పనులు జరుగుతున్న సమయంలో విలువైన వైద్య పరికరాలు భద్రపరచాలని, లక్షల విలువైన పరికరాలపై దుమ్ము దూళి పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం అసంపూర్తిగా నిలిచిన వైద్యశాలను పరిశీలించి గతంలో ఎంత మేరకు నిధులు విడుదలయ్యాయి అని ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త**

తాడిపత్రిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 2004-07 సైన్స్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం "ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించుకున్నారు. 18 ఏళ్ల అనంతరం కలిసిన వీరు అప్పటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అధ్యాపకులను శాలువాలు, పూలమాలలు, మెమోంటోలతో ఘనంగా సత్క రించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగరంగయ్య, ప్రతాప్‌రెడ్డి, ఓబులేసు, మహేంద్ర, నాగేశ్వరరెడ్డి, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు శ్రీనీలకంఠేశ్వరుని విగ్రహావిష్కరణ

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త**



తాడిపత్రి పట్టణ శివారులోని అనంతపురం రోడ్డు రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీనీలకంఠేశ్వరుని విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9 గంటలకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా కన్నుల పండువగా జరుగనుంది. కావునా తాడిపత్రి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, తాడిపత్రి ప్రజలు తప్పనిసరిగా ఈ దైవ కార్యములో పాల్గొని ఆ పరమశివుని ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. హాజరైన వారికి అల్పాహారాన్ని ఏర్పాటు చేయనున్నారు.

## అశ్వత్థం క్షేత్రంలో ప్రత్యేక పూజలు



అశ్వత్థనారాయణస్వామి,శ్రీచక్రభీమలింగేశ్వరున్ని అలంకరించిన దృశ్యం

**పెద్దపప్పూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన అశ్వత్థంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం నాల్గవ ఆదివారం పురస్కరించుకుని శ్రీఅశ్వత్థనారాయణస్వామికి అర్చకులు పంచామృతాభిషేకాలు అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీచక్రభీమలింగేశ్వరునికి అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## 23న శ్రీకాళికాదేవి ఆలయంలో హోమాలు



**తాడిపత్రిటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త**

శ్రావణమాసం అమావాస్యను పురస్కరించుకుని ఈనెల 23వతేదీ శనివారము ఉదయం 9.00 గంటలకు తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెంలో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారి దేవస్థానంలో శ్రీమహాగణపతి హోమం, శ్రీలక్ష్మి గణపతి, శ్రీసరస్వతి దేవి, శ్రీదుర్గాదేవి హోమాలను నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వీరబ్రహ్మం ఆచార్యులు తెలిపారు. కావునా ఈ హోమంలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా (9989434797) సంప్రదించాలని అర్చకులు తెలియచేశారు.

## వివాహ వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన వివాహవేడుకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్య కర్తలు వున్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న రమేష్‌రెడ్డి

## భారతీయ భీమ్ సేన సంఘం కమిటీ సమావేశం



కార్యక్రమంలో పాల్గొన్న జై భీమ్ అధ్యక్ష, కార్యదర్శులు

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఆదివారం భారతీయ భీమ్ సేవ సంఘం కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి అప్పేచెర్ల ప్రసాద్, భారతీయ భీమ్ సేన సంఘం తాడిపత్రి నియోజకవర్గ అధ్యక్షులు మద్దిలేటి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనమల శంకర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజినేయులు, రాష్ట్ర అధ్యక్షులు పామిడి సాకే ఓబులేసు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధార్థబాబు రాయలసీమ జిల్లాల ఇన్‌చార్జ్ రవి, నారాయణ, మహిళ అధ్యక్షురాలు అమ్మిలి భాగ్యలక్ష్మి హాజరై భారతీయ భీమ్ సేన సంఘంలో పనిచేయడానికి వచ్చిన యువకులకు కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే సంఘం నియమ నిబంధనలతో యువత పనిచేయాలని ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాడాలని హక్కుల కోసం న్యాయమైన పోరాటాలు చేయాలన్నారు. నిస్వార్థంగా ప్రజల కోసం పోరాటాలు చేయాలని అలాగే పూలే, అంబేద్కర్, మాన్యశ్రీ కాన్సిరాం రాజ్యాధికార బాటలో నడవాలని యువతీ యువకులు చెడు దారిన పడకుండా లక్ష్యం కోసం పని చేయాలని సూచించారు. అనంతరం కమిటీ క్యాడర్‌ను ఎన్నుకోవడం జరిగినది. ఇందులో రాష్ట్ర కార్యదర్శిగా అప్పేచెర్ల ప్రసాద్, తాడిపత్రి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కె.నారాయణస్వామి, తాడిపత్రి పట్టణ కార్యదర్శిగా తలారి రమేష్, అలాగే అధికార ప్రతినిధిగా వి.హరికృష్ణరెడ్డి, తాడిపత్రి పట్టణ ప్రధాన కార్యదర్శిగా అశోక్, యువజన విభాగం పెద్దవడుగూరు మండల అధ్యక్షులు బంధం రమేష్, యూత్ విభాగం నాయకులుగా ఎస్.నాగేష్ తాడిపత్రి బి.ప్రతాప్, ఓబులేసులను ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఎంసి రాజు, గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్షుడు జై భీమ్ సురేష్, శింగనమల నియోజవర్గ అధ్యక్షులు కణంపల్లి ఓబులపతి, అనంతపురం పట్టణ అధ్యక్షులు బండారు కుల్లాయప్ప, తాడిపత్రి పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపై అభూత కల్పనలు

- ఓ దినపత్రిక కథనంపై స్పందించిన టిడిపి నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 17, ప్రభాతవార్త**

ప్రతికా వ్యవస్థకే మాయని మచ్చతెచ్చేలా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డిపై ఓ దినపత్రిక విషం కక్కుతూ వాస్తవ దూరంగా కథనం వెలువడించడం సమంజసం కాదని పలువురు టిడిపి నాయకులు విమర్శలు చేశారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ...మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చాలా పద్దతైన వ్యక్తి అన్నారు. రాజ్యాంగ విలువలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి వ్యవహరించే వారు అన్నారు. ఎమ్మెల్యేగా, విప్‌గా, చీప్ విఫ్‌గా, ఎమ్మెల్సీగా, మంత్రిగా సుదీర్ఘ కాలం పాటు రాజకీయాల్లో ఉన్నా నైతిక విలువలకు కట్టుబడి వ్యహరించే వ్యకి పల్లె అన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు గౌతు లచ్చన్నకి నివాళులు అర్పించేందుకు కలెక్టరేట్ హాల్లోకి వెళ్లారన్నారు. మీటింగ్ హాల్‌లో ఓ మూల కూర్చుని అక్కడికి వచ్చిన వారితో మాట్లాడడం జరిగిందన్నారు. దీన్ని వక్రీకరించి కథనాలు రాయడం ప్రతికా విలువలు దిగజార్చడమే అవుతుందన్నారు. బ్లూ మీడియా కేవలం తెలుగుదేశం పార్టీపైన, ఆ పార్టీ నాయకులపైన విషం వెదజల్లడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ప్రతికలు వాస్తవాలు, అన్యాయాలు, అక్రమాలు, ఇతర అసాంఘిక కార్యక్రమాలపై పోకస్ చేస్తే ప్రతికా విలువ మరింత పెరుగుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, ఓడిసి సింగిల్ విండో అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాష, మార్కెట్ యార్డ్ డైరక్టర్లు నిజాం, కంచి సురేష్, ఎంపిటీసి శీన, రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, నాయకులు వాల్మీకి నాగవేణి, చన్నకేశవులు, ఇర్షాద్, బాలక్రిష్ణారెడ్డి, రమణారెడ్డి, సాదీ నాగరాజు, షాను,చంద్రశేఖర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, అంజినప్ప, గంటా శ్రీనివాసులు, ఉత్తప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుద్ధల ప్రవీణాగోపినాథ్‌రెడ్డి**

ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి ప్రతికలు దిశానిర్దేశం చేయాలని, వాస్తవదూర కథనాలు ప్రచురించి అజాత శత్రువు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిపై బురదజల్లడం మంచి కాదని దీంతో ప్రతికా విలువలు దిగజార్చడమే అవుతుందని ఇకనుంచైనా ఇలాంటి అసత్య కథనాలు రాయడం మానుకోవాలని ఆమె ఒక ప్రకటనలో విమర్శించారు.

## తండ్రి జ్ఞాపకార్థం అనాథలకు దుస్తుల పంపిణీ



అనాథలకు దుస్తులు పంపిణీ చేస్తున్న కుమ్మెత నాగేశ్వరరెడ్డి

**యాడికి(తాడిపత్రి), ఆగస్టు 17, ప్రభాతవార్త**


తన తండ్రి కుమ్మెత నాగిరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని భోగాలకట్టకు చెందిన ఆయన కుమారుడు కుమ్మెత నాగేశ్వరరెడ్డి రాయలచెరువులోని లీలావతి వృద్ధాశ్రమంలోని అనాథలకు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. తన తండ్రి జ్ఞాపకార్థం ఏటా ఇక్కడి వృద్ధులకు, అనాథలకు దుస్తులు పంపిణీ చేసి వారిలో ఆనందం చూడాలని తన కుమారుడు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాగరెడ్డి భార్య చంద్రావతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వృద్ధుల ఆశీర్వాదం తీసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని ఏటా చేపడుతున్నట్లు నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగరెడ్డి కుమారులు నాగేంద్రరెడ్డి, నాగిరెడ్డి, నాగేశ్వరరెడ్డి స్నేహితులు జయరామరెడ్డి, మల్లికార్జునరెడ్డి, హరీష్, భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్టర్ సంఘాలను కూడా చర్చలకు పిలవాలి

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 20న గుర్తింపు ఉన్న ఉద్యోగ సంఘాలతో మాత్రమే కాకుండా రిజిస్టర్డ్ సంఘాలతో కూడా సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు 120 ఆర్థికపరమైన, 105 ఆర్థికేతర ఉద్యోగ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ఈ సమస్యలపై చర్చించడానికి ఉద్యోగ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.



నల్లపల్లి విజయ్ భాస్కర్

## మంత్రిని కలిసిన మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి

**అమడగూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త**



మంత్రిని కలిసిన మాజీ జెడ్‌పిటిసి

అమడుగురు మండల తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రితో మాట్లాడుతూ మండలంలో బిసి వర్గం వారు ఎక్కువ వున్నారని మండల వ్యాప్తంగా ఏడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి బిసి హాస్టల్ వసతి లేనందువలన కుటుంబసభ్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అమడగూరులో లేదా జెకేపల్లి పంచాయతీలో గాని బిసి హాస్టల్ మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. దీంతో మంత్రి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బిసి హాస్టల్ మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఆయనతోపాటు మండల గ్రామస్తులు పాపన్న, ఆంజనేయులు వున్నారు.

## ఘనంగా పల్లె ఉమా 65వ జయంతి వేడుకలు



పల్లె ఉమా చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అమడగూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త**

అమడుగూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అత్త, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సతీమణి పల్లె ఉమా 65వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ పల్లె ఉమా రాజకీయపరంగా విద్యాపరంగా పల్లె రఘునాథ్‌రెడ్డికి అన్ని విధాలుగా తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ, తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవ అందించారన్నారు. పల్లె ఉమా మనకు దూరం కావడం చాలా బాధాకరమని ఆమె ఆశీస్సులు పార్టీకి, పల్లె కుటుంబానికి ఎల్లవేళలా వుండాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గోపాల్‌రెడ్డి, రాష్ట్ర పట్టణ మౌళిక సదుపాయాలఆర్థికవసతుల కార్పోరేషన్ డైరెక్టర్ కాలేనాయక్, రాజారెడ్డి, రమణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ నంజప్ప, కుమార్‌రెడ్డి, మాజీ కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, రాజారెడ్డి, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు కిష్టప్ప, ఎస్‌సి సెల్ అద్యక్షులు చంద్రశేఖర్, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో టిడిపి కార్యకర్త మృతి



మల్లికార్జున (ఫైల్‌ఫోటో)

**అమడగూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త**

మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త చల్ల మల్లికార్జున (38) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మల్లికార్జున కొంతకాలంగా తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గతవారం ఇంటికి వచ్చాడన్నారు. మృతునికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు వున్నారు. చిన్న వయసులోనే కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ




నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యుడు మన్సూర్

**తలుపుల, ఆగస్టు 17, ప్రభాతవార్త**

బుద్ధిమాంద్యత పిల్లలు కలిగిన కుటుంబానికి ఫ్రెండ్స్ ట్రస్ట్ చేయూమండల కేంద్రంలోని గుడ్డి బాయ్ బజారకు చెందిన షౌకత్ అలీకి ఇద్దరు పిల్లల సంతానం,వారిలో ఒక అమ్మాయికి తెలియని వ్యాధి, మరొక అబ్బాయికి బుద్ధి మాంధ్యత కలిగి ఉండడంతో రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ వారికి చేయూతగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. పేద కుటుంబం కావడంతో ప్రభుత్వం అందించే పెన్షన్ పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం ట్రస్టు సభ్యుడు మన్సూర్ కు తెలియజేయడంతో అతను స్పందించి వారి కుటుంబానికి అవసరమైన నిత్యవసర సరుకులను అందించారు. మెరుగైన వైద్యం కోసం వ్యాధికి సంబంధించిన వైద్యుల వద్దకు పంపించే విధంగా భరోసా ఇస్తామని తెలిపారు.

## ఉయ్ లవ్ రీడింగ్



ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సనల్ ఇన్‌చార్జ్ శివ నారాయణ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు " ఉయ్ లవ్ రీడింగ్ " అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా " చదువు ఏకాగ్రత " గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, తెలుగు సాహిత్య కవి డాక్టర్ అంకె రామలింగయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీరాములు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించి, రామాయణం, మహాభారతం, భాగవతం కథలు చెప్పించారు. ఈ కార్యక్రమంలోపి.కమ్మన్న, డిప్యూటీ లైబ్రరియన్, ఉజ్జీనేశ్వరి, బి.ముత్యాలమ్మ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న బస్సు... ఇద్దరు దుర్మరణం

గాయపడిన 12 మందిని ఆసుపత్రి తరలింపు...

టెక్కలకోట వద్ద రోడ్డుప్రమాదం



ప్రమాదస్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ డా.శోభారాణి

**బళ్లారి,ఆగస్టు17(ప్రభాతవార్త):**

కె ఎస్ ఆర్టీసీ బస్సు రోడ్డుపక్కన ఆగిఉన్న లారీని వెనుకటినుంచి ఢీ కొనడంతో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందగా 12 మంది గాయపడిన ఘటన బళ్ళారి సిరుగుప్ప రోడ్డులో తె క్కలకోట వద్ద జరిగింది. మృతి చెందిన వ్యక్తులను కర్ణాటకలోని రామనగర్ జిల్లా చౌడ సంద్ర కు చెందిన బాల నాయక్(46), మండ్య జిల్లా మలవల్లి తాలూకాకు చెందిన శ్వేత (42)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన క్షతగాత్రులను బళ్ళారి విమ్స్ ఆసుపత్రికి చికిత్సకాయ తరలించినట్లు కేసు నమోదు చేసుకున్న సిరిగేరి స్టేషన్ పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ డా. శోభారాణి ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఆదివారం అర్ధరాత్రి 1 గంట సమయంలో ఆగి ఉన్న లారీని కె ఎస్ ఆర్ టి సి బస్ వెనుకటి నుంచి వచ్చి ఢీకొనడం వల్లే ప్రమాదం జరిగిందని తెలిపారు.

## గ్రామ దేవత చోళమాంబకు విశేష పూజలు



విశేష పూజల దృశ్యం

**అమరాపురం ఆగస్ట్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని గ్రామ దేవత చోళ మాంబదేవిని మద్దనకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ ఈరలింగప్ప కుటుంబ సభ్యులు తమ స్వగృహానికిఆదివారం ఊరేగింపుగా మద్దనకుంట గ్రామానికితీసుకెళ్లారు. ఈ సందర్భంగా అమ్మ వారి ఉత్సవ మూర్తిని ఆలయ అర్చకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో విశేష పూజలను ఈరలింగప్ప కుటుంబ సభ్యులచే నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. గ్రామంలోని అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.

## గుర్తు తెలియని మహిళ మృతి

**బత్తలపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త**



మృతి చెందిన మహిళ

మండల కేంద్రమైన బత్తలపల్లిలోని శివాలయం ఎదురుగా నాగలకట్ట మీద గుర్తు తెలియని మహిళ ఆదివారం మృతి చెందినట్లు బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. తాడిపత్రి రోడ్డుకు గల శివాలయం ఎదురుగా ఉన్న నాగలకట్ట మీద గత 20 రోజులుగా సుమారు 65 సంవత్సరాలు కలిగిన మహిళ మతిస్థిమితం సరిగా లేక అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు. ఇది గమనించిన చుట్టు ప్రక్కల వారు ఆమెకు ఆహారం ఇచ్చి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం రోజు మాదిరిగానే చుట్టు ప్రక్కల వారు ఆమెకు ఆహారం ఇచ్చేందుకు వెళ్లి చూడగా సదరు మహిళ మృతి చెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. మృతి చెందిన మహిళకు సంబంధించిన వివరాలు తెలియలేదన్నారు. ఈమె గురించి తెలిసిన వారు, వివరాలు తెలిసిన యెడల బత్తలపల్లి ఎస్ఐ 9440796833 నెంబర్ లో తెలియజేయాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**నల్లచెరువు ఆగస్టు.17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పాత రైల్వే స్టేషన్ సమీపంలో ఎన్ హెచ్ 42. హైవే లొ జరిగిన రోడ్డు ప్రమాదంలో కేపూలకుంట గ్రామానికి చెందిన షాకీర్ 38. మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు నల్లచెరువు మండల పరిధిలోని కే.పూలకుంట గ్రామానికి చెందిన షేక్ షాకీర్ తమ వృత్తి రీత్యా ఆటోలో కూరగాయలు రోజువారి తీసుకువెళ్లి గ్రామాలలో అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వాడని రోజులాగే ఆటోలో కూరగాయలు తీసుకుని రావడానికి గ్రామం నుండి బయలుదేరి వెళుతుండగా పాత స్టేషన్ సమీపం రాగానే ఎదురుగా వచ్చిన కారును తప్పించు బోయి ముందు వెళ్తున్న లారీని ఆటో ఢీ కొట్టడంతో ప్రమాదంలో షాకీర్ తీవ్రంగా గాయాలయ్యాయి స్థానికులు గమనించి గాయపడిన వ్యక్తి ని షాకీర్ ను కదిరి ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా మెరుగైన చికిత్స కోసం అనంతపురం తీసుకెళ్తుండగా మార్గమధ్యలో షాకీర్ మృతి చెందాడు మృతునికి పాజియా. సలీమూన్. అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు కుటుంబ సభ్యులు తెలిపారు ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన షాకీర్

